అయితే, ఆటోమేటిక్ అన్వేషణ పరికరాలతో దూరంలో వున్న అగ్రహాలను పరిశీలించడం 20 వ శతాబ్దంలో సాధ్యం కావచ్చు. 1970 వ దశాబ్ది చివరిలో గ్రహాలన్నీ దాదాపు అనుకూలమైన స్థానంలోకి వస్తాయి. 30 ఏళ్ళకుగాని మళ్ళీ అదం పార్శ్వంకాని నెప్ట్యూన్ గ్రహాన్ని అప్పుడు 9 ఏళ్ళలో చేరవచ్చు. అంతే కాదు. దానికి వెళ్ళేదారిలో జూపిటర్, శాటర్న్, యురేనస్‌లను కూడా వలకరించి పోగలుగుతుంది. ఈవిధంగా ఏకక్రియా చతుర్వర్తనీ అవుతుంది. వాటిగు గ్రహాలను అన్వేషించవచ్చు. ప్రయాణ కాలంలో మధ్యేమార్గంలో వున్న గ్రహాంతరగ్రహ వాసి ఆకర్షణకు కిని పుపయోగించుకొని వెళ్ళేటప్పుడు ఏర్పాటు అనుకూలే దాని కార్యక్రమం ఏర్పాటు చేయబడుతుంది. కాస్మోనాట్లు చంద్ర శకటంలోనుంచి రాబట్ వేకరించిన చంద్రుని మట్టి మన్నును తీసుకొని భూమిమీదకు తెస్తారు. ఇక్కడ సమగ్రమైన విశ్లేషణ జరుగుతుంది.

ఇంకా ఎంతో ఉద్వేగజనకమైన విషయం వుంది. ఇతర గోళాలకు మానవుడు ప్రయాణం చేయడం. మానవ చోదితమైన అంతరిక్ష నౌక మొదట మొదట ఎక్కడికి వెడుతుంది? అంగారక గ్రహం మీద కదలడంలో సందేహంలేదు. ఈ గ్రహం మనకి దగ్గరే. కాని, అక్కడి పరిస్థితి వేరు. ఈ కోపరిణామంమీద పీడనం, ఉష్ణోగ్రత

శ్రీ
యూరీ మారినిన్

బాగా హెచ్చు. దీనివలనకాస్మోనాట్‌లు అక్కడ దిగడం సాధ్యం కాదు, తినేసం కొన్ని దశాబ్దాలవరకు ఇంకా కుక్కగ్రహం, అగోళం మీద ప్రాణి ఏరూపంలోను వున్నట్లు లేదు. అందుచేత దానిని ఆటోమేటిక్ ఎరికరాలతో ఎటోలించడమే జరగవలసి వుంటుంది 1969లో వున్న పరిస్థితిలోట్టి అగ్రహం మీదకు మనుషులు పోవడం అర్థంలేని పని. మనుష్య చోదితమైన నొక కుక్కగ్రహం మీదకు వెళ్ళడం సాంకేతిక శాస్త్రపరంగా సాధ్యమయినంతవరకి ఆటోమేటిక్ ఎరికరాలు బాగా పరిణతి పొందుతాయి. అగ్రహాన్ని పరిశోధించడంలో ఎదురయ్యే సమస్యలన్నింటినీ అవి పరిష్కరించగలుగుతాయి. ఇంక పూర్తి కుటుంబంలో వి సదూర గ్రహాలు జూపిటర్, శాటర్న్, యురేనస్ వుంటాయి. అక్కడికి పోవాలంటే చిరకాలం పడుతుంది. అవి అలా వుండగా ఈ గోళాలలో దగ్గరవికి వెళ్ళ అంటూ లిదేమో! కొన్ని అనుమాన ప్రమాణాలను బట్టి ఇవి బ్రహ్మాండాకారంలో వున్న వాయు గోళాలు, వీటి ఉపగ్రహాలకు గట్టి నేల వుంది. వాటిమీద దిగడం సూర్యశక్యపార్యమే. కాని, ఉదాహరణకు- 20వ శతాబ్దంలో కాదు, బహుశా 21 వ శతాబ్దంలోనూ కాకపోవచ్చు.

అయితే, ఆటోమేటిక్ అన్వేషణ పరికరాలతో దూరంలో వున్న అగ్రహాలను పరిశీలించడం 20 వ శతాబ్దంలో సాధ్యం కావచ్చు. 1970 వ దశాబ్ది చివరిలో గ్రహాలన్నీ దాదాపు అనుకూలమైన

35సం. అనుభవం
వరి బీజము బుడ్డలు బీజపట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటీగా బాగుచేయబడును
వివరములకు:
రాయల్ కాలనీ సమితి
గాలిగూడ సెయింట్ జోసెఫ్ రోడ్ ఎదుట.
హైదరాబాద్-12
ఆఫీసు ఫోను: 42870. ఇంటి ఫోను: 45426.

నొప్పిని అతిశీఘ్రంగా
తొలగించడానికి
'ఆస్ప్రో'
మాత్రమే
మైక్రోఫైన్డ్ చేయబడినది

పుస్తకాలు

సమాజ అవసరాలకు సరిపోయే విద్యాప్రణాళిక

స్వాతంత్ర్యానికి పూర్వం అతడు ఎవరైనా, విద్యార్థి గంలో వచ్చిన మార్పులేం?

1944 నాటి సార్జంటు ఎత్తకం, ఆపరిమిలా రాధాకృష్ణన్ మొదలియార్ కమిటీల నివేదికలు. ఇటీవలికాలంలో (1966) కొఠారి కమిషన్ నివేదిక భారత విద్యా ప్రమాణాలను పెంచేందుకు విద్యావిధికి చేసిన మార్పు లేమిటి?

ఈ నివేదికల సిఫారసులు ఎలా ఎంత వరకు అమలుకి వచ్చాయి?

మన విద్యా విధానం చుట్టు చూపులేని రొడ్డకొట్టుడు ఎద్దుతోలు నాగలా? లేక జాతి అవసరాలకు, సమాజ ప్రయోజనాలకు అనుగుణంగా విద్యా విధానాన్ని రూపొందించుకొనేదెలా?

"రీ ఓరియంటేషన్" ఎలా జరగాలి? బ్యాహత్ పథకాలు అమలుకు ఆర్థిక వనరు మాటేమిటి? ప్రాథమిక దశ నుంచి, ఉన్నత విద్యాదశ వరకు అభివృద్ధిని కొనసాగించడం ఎలా?

— ఇత్యాది విద్యా సమస్యలను ఎనిమిది అధ్యాయాలలో 128 పేజీలలో ఈ పుస్తకం చర్చించింది. రచయిత శ్రీ ఎం. వి. రాజగోపాల్, ఆంధ్ర యూనివర్సిటీ మాజీ రిజిస్ట్రారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డి పి ఐ గాను పని చేసిన వారు. ఆయన పొందిన అనుభవాలు కొన్నింటిని ఇందులో చర్చించడానికి ప్రయత్నించారు.



అయితే శ్రీ రాజగోపాల్ ప్రయత్నం పరిపూర్ణమైన సమస్యల పరిష్కారం కన్నా, భవిష్యత్తు, రాబోయే 15,20 సంవత్సరాలలో రాష్ట్రంలో విద్యావిధిని ఎలా వుండాలన్న సమస్యలకు పరిమితమైంది.

అందుకే ఈ ప్రయత్నాన్ని "ఏర్పెక్టివ్ ప్లాన్" అన్నారు. ప్రధానంగా శ్రీ రాజగోపాల్ ప్రతిపాదించిన లెక్కలకు పరిమితమై, ఈ వరిలల అరిపాదు.

విద్యా ప్రమాణాలు పెంచడమనడం లోనూ, సమాజ విద్యావకాశాలు కల్పించాలనడంలోనూ ఈయన కొన్ని వ్యక్తమైన మాటలు చేశారు.

అయితే అవి సమస్యల పరిష్కారం "తప్పకుండా" చేయవుంది శ్రీ రాజగోపాల్ రాష్ట్రంలో జరిగిన విద్యావిధ్వంసపు సంతృప్తి ప్రకటిస్తే, పుస్తకానికి ఎంతగానో ఖ్యాతి (వాసి) యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీనివాస అయ్యంగార్ అన్నట్లు కలిగి ఉండేవి.

(1) ప్రస్తుత పరిస్థితులలో శ్రీ రాజగోపాల్ చూపించిన ఎత్తకం చాలా తీవ్రమైన పరిమితులకు లోబడి వుండటం నిజం. ఉన్నత విద్యాదశ వరకు అభివృద్ధిని కొనసాగించడం ఎలా?

(2) రాష్ట్ర విద్యా ప్రణాళిక ఆవేశ జాతీయ ప్రణాళికా సమస్యలకు తప్పనిసరిగా బద్ధులై వుండాలి.

(4) అసరింతవరకు మనకు స్వయమైన ప్రణాళిక జాతీయ విద్యా ప్రణాళిక అంటూ ఒకటి వుందా?

(3) అదిగాక, కరవిగాన శాస్త్ర సాంకేతిక మార్పులు వస్తున్న ఈ రోజుల్లో రాబోవు 15—20 సంవత్సరాలకని ముందుగానే "పాస్" వేసుకొనడం సాధ్యమా?

5) అసలు మన విద్యావిధానాన్ని జాతీయావిధితో అనుసంధిందాల్సిన అవసరం ఎంతో వుంది.

ఆ దిశగదు. "విద్యావిధి" అసలు లేదనికాదు. వుంది. కాని అది దారితప్పి అభివృద్ధి పేరిగా విద్యాప్రమాణాలు దారుణంగా పున్నాయి" అన్నది శ్రీనివాస అయ్యంగారి వాదన.

శ్రీ రాజగోపాల్ కూడా రాష్ట్రంలో విద్యావిధ్వంసపు గూర్చి చెబుతూనే, మరొక వాదనాన్ని కూడా ఎత్తిచూపాడు.

ఈ నాడు 10 14 సంవత్సరాల వయస్సుగల బాల బాలికలు ప్రాథమిక విద్యాదశకు దగ్గరవుతు దాటిపోతున్నారు. అని [శే. 64]

అయితే ఇందులోని కొన్ని అంశాలు అయిన ఎత్తికించి పేర్కొనలేదు కొఠారి కమిషన్ నివేదిక ఎకరం అర్థిక అవసరాలకు సంబంధించి పెరగడంతో అనేకమంది ప్రాథమిక పాఠశాల విద్యాదశలో నే దరువులు వస్తున్నారు అని చెబుతున్నారు.

ఉన్నత విద్యకు వెళ్ళగోరేవారిలో అనేక సందర్భాలలో మెట్టకన్న రికమెండేషనుకు ప్రాధాన్యత లభిస్తోంది. ఒక ఎ ఎ గవిద్యా విధానం అ బూ లేదు వీ-కీ-మాటికీ మార్పు, ప్రయోగాలు చేస్తున్నారు దానితో ఎదుర్కొనుటకి. ఎ శ్రమకు అపారవ్యయ ఎయూలేగాదు విద్యార్థులలో ఏకాగ్రతకు అడంకం కూడా. దానివలన విద్యోద్యోగ తీవ్రత, ఉపాధ్యాయ అధ్యాపక జీవనాధార సమస్యలు ఇట్టి వుస్తాయి.

ఈ సమస్య లన్నింటికి సమగ్రమైన పరిష్కారాన్ని ఈ పుస్తకం చూపించకపోయినా, కేవల విద్యాసమస్యలను విద్యా సమస్యలుగానే చర్చించినందున, ఉపయోగానికి అవకాశ కలిగిస్తోంది.

ఇంతకూ ఎత్తిచూపాను మా కాలూ, మూడవ లే అందించగలుగుతాను, కాని వాటిని అమలుకి తేవలసినవాడు ప్రభుత్వమూ. పరిపాలనా యంత్రాంగమూ.

"Education in Andhra Pradesh (A study in Qualitative Development) by M V Rajagopal, M A, I. A S
Telugu-Vidyarthi Publications
Machilipatnam 1
Price · Rs 10/-

— ఎ

(8 వ కాలం తరువాయి)

విజయవంతంగా ఉంటుంది యంత్రసామగ్రి కొనే సందర్భంలో మోసం జరగకుండా చూచుకొనండి. 16, 17 తేదీలలో సంతోషం వదిలి గొరవాలు. వృత్తిలో వృద్ధియోగం.

పాతూరి సుబ్బరాయకొత్తి
147.11 డి, బాలాజీనగర్. మద్రాసు 14 నవి



విజయవాడ మిల్కా పౌడరు ఫ్యాక్టరీని గవర్నర్ శ్రీ ఖందూభాయ్ సందర్శించినప్పటి చిత్రం

ప్రత్యేక్షమవ పవిత్రాంగనలు

శ్రీ శారదాదేవి, శ్రీ రామకృష్ణ పరమహంస సహధర్మిణి పరమపూజ్యురాలు. ఆమె శతవార్షిక మహోత్సవ సందర్భముగ ఆమె స్మృతిదిన్హ్యంగా ఆంగ్లమున రచించబడిన గ్రంథానికి ఆంధ్రానువాదం.

వివిధ మతములలోని గొప్ప సాధ్వుల యోగినుల గురించి ఉత్తమ రచయితల వ్యాసాలు ఇందులో గలవు

చీనా, జపాను దేశాలలోను, ప్రాగ్దేశాలలోను ప్రచార మతముల వారిని గురించి కూడా వ్రాయబడినవి వీరి ప్రయత్నాలు ఎరింపబడ్డవి.

దీనిలో పాధ్యమైనంత వరకు, పాదు వనితల సాధనలలోని కష్టనష్టాలు, వారి ఆధ్యాత్మిక నియమాచరణలు, అనుభూతులు ఉన్నవి

వైదిక యుగంలో స్త్రీలకు పురుషులతో పాటు ఉపనయనం, సంస్కృతాధ్యయనం మొదలగు సమస్త హక్కులున్నట్లు తెలిపిస్తుంది.

తర్వాత స్మృతి కర్తలు స్త్రీల హక్కులను తీసివేసి బాధ్యతలను మాత్రం విధించారు అందువల్ల స్మృతి కాలములో స్త్రీలకు బోధ బాధ తప్ప స్వాతంత్ర్యమన్నదే లేదు.

ఆధ్యాత్మిక సాధన చేసిన మీరాబాయి తరిగొండ కంకమాంబల చర్రితలే దీనికి సజీవ నిదర్శనం.

19వ శతాబ్దం నుంచి ఆంగ్ల విద్యా ప్రభావం వల్ల భారతదేశంలో పునరుజ్జీవన ప్రారంభమై స్త్రీలకు లాభాలు కలిగి ప్రథమ ఖండంలో హిందూదేశంలోని వివిధ ప్రాంతాలలో విలసిల్లిన పవిత్రాంగనల చర్రిత పేర్కొనబడింది

ద్వితీయ ఖండంలో బౌద్ధ, జైన మతాలలో పవిత్రాంగనలను గురించి సంగ్రహంగా వున్నది.

తృతీయ ఖండంలో యవనదూత, మూసీ సాధువనితల చర్రితలు వున్నవి

మొత్తంమీద ఈ గ్రంథం గొప్ప కృషి చేసి ప్రచురించబడడం ప్రశంసార్హం.

మహిళలు, మహిళాభ్యుదయ వాదులు, గ్రంథాలయాలవారు తప్పక కొనతగినది.

అచ్చు అనువాదం బాగా వున్నది

పుస్తకములకిటా హైందవ వనితలలో ఆధ్యాత్మ సంప్రదాయం అనే శిక్షణ ఉండడంలో పొదిత్యం లేదు. వివిధ మతాలవారున్నారు గదా.

(ప్రతులకు: వల్లిపర్సు అడ్డేసల్లి అండ్ కో. పబ్లిషర్స్ ప్రెస్, రామమోహన్ రోడ వరం, వెల రు. 5 లు

స్వీకారం

సంజీవ కొత్తగూడెం కాలనీ నుంచి వెలువడుతున్న పత్రిక ప్రారంభ సంచిక (20.12.1969) మా కార్యాలయానికి చేరింది. వెల 25 పైసలు.

ఎడిటర్: ఎం. ఆర్. కె. చౌదరి (అడ్వకేట్).

కవిత

కామేశ్వరీ రత్నమ్ వెల: అమూల్యం. కవితా మధుపాలి ఖండకావ్య గుచ్ఛం, వెల: రు 1.25. రచన: కలపటపు రామకృష్ణరావు ప్రచురణ: కామేశ్వరీ గ్రంథమాల, కొత్తగుంట రోడ్డు తిరుపతి, చిత్తూరు జిల్లా.

భావ పౌరులు

బాలగేయాలు. రచన: కవుల అంజనేయశర్మ చిత్రకళ: ఎం.శంకరరావు 'బాలి'. ప్రచురణ: రామా బాలానంద సంఘం, అనకాపల్లి. విశాఖ జిల్లా. వెల: రు 1.25.

ఛాయ

నాటిక. రచన: బీరెట్టి లక్ష్మణరావు ప్రచురణ: సాధన ఎని శేషన్స్. మరికాపుపేట, విజయవాడ—1. ప్రతులకు: నేనిన గ్రంథమాల, విజయవాడ—3. వెల: రూపాయి

గాంధీ భావాలు, ప్రభావాలు

రచన. డాక్టర్ సమవులెటి కృష్ణమూర్తి. స్వాతంత్ర్య సమరయోధుడు సంఘం, తెనాలి గుంటూరుజిల్లా వెల: 15 పైసలు

చక్కని ఇంగ్లీషు రాయడమెలా?

రచన: ఎం వి రామారెడ్డి. ప్రతులకు: రాధాకృష్ణ బుక్‌షాప్. జగ్గయ్యపేట: కృష్ణా జిల్లా. వెల: 3.50.

దీక్షా కౌముది

రచన: పండిత ముదిగొండ కోటయ్య శాస్త్రి అయ్యవారు. ప్రతులకు; మహోదయ ప్రెస్సు. మెయిన్ రోడ్డు తెనాలి. గుంటూరు జిల్లా. వెల: రూపాయి.

అపేండిక్సు

కర్త: కె సుబ్రహ్మణ్యం ప్రచురణ: ఉమా పబ్లిషర్సు. విజయవాడ—1. వెల: 1.12.

కవిత

యువ పాహితి. 11 మంది రచయితల కవితా గుచ్ఛం ప్రచురణ: ఆంధ్ర పత్రికా సమితి. ఇంజనీరింగ్ కాలేజి అనంతపురం వెల తెలియదు.

ఉదిమామ. 12 మంది రచయితల కవితా సంకలనం. ప్రచురణ: పాహితి సమాఖ్య. కాకినాడ. తూర్పుగోదావరిజిల్లా. వెల: రూపాయి.

ఉర్పుకి. అచ్చ తెనుగుకావ్యం రచన పండిత నారు భాగవార్కు. భాగవరం. ప్రతులకు: శ్రీ ఆత్మారామ విహారము. వి. కె రాదవలెపోను. వయా రైల్వే కోడూరు. రాజంపేట తాలూకా కడప జిల్లా వెల: రూపాయిన్నర

భారతీ సమితి ప్రచురణలు

శ్రీ త్రినాథ మహత్త్వము రచన: దామర్తి కామేశ్వరరావు వెల: సాధారణి రెండు రూపాయలు మేలు ప్రతి మరొక రూపాయి భక్తమందారము. కర్త: బాలదారి వీరనారాయణ దేవ్. వెల రెండు రూపాయలు. స్తోత్రమంజరి గంథకర్త. శ్రీరామ్ వీరబ్రహ్మకవి వెల రూపాయి. ఈ మూడు గ్రంథాలు ప్రచురణ: కోగంటి దుర్గాపురి కొమరాయి కవి, భారతీ సమితి, పామర్రు, కృష్ణాజిల్లా.

రాశిచక్రం

	శని		
శుక్ర రాహు	రాశిచక్రం		
			శని
శుక్ర సూర్య బుధ		గురు	

11-1-70 మొదలు 17-1-70 వరకు

గ్రహస్థితి: మేషంలో శని; సింహంలో శుక్రుడు; తులలో గురుడు; ధనుస్సులో బుధుడు; సూర్యుడు 14వ తేదీ ఉదయం ఆరు గంటలవరకు ధనుస్సులో. తరువాత మకరంలో; శుక్రుడు 16వ తేదీ ఉదయం ఎనిమిది గంటలవరకు ధనుస్సులో. తరువాత మకరంలో; కుంభంలో రాహువు అంగారకుడు 16వ తేదీ ఉదయం ఎనిమిది గంటల వరకు కుంభంలో. తరువాత మీనంలో; ఉచ్చస్థాన కుంభ. మీన, మేష వృషభాలలో.

• • •

వేదుకనగవన్ను నూనెధరలు 13, 14, 15, 16 తేదీలలో అగ్గువని.

మేషం: (అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

కొద్ది వ్యవహారాలలో సంతృప్తి కరమైన మార్పులు కనబడతాయి గౌరవం పెరుగుతుంది. క్రమంగా స్థిరాస్తి సంపాదించుకొనగలుగుతారు యంత్రాలు, కార్ఖానాలు మొదలయినవి ప్రారంభించి, వాటి వల్ల డబ్బు సంపాదిస్తారు. కుటుంబంలో బాధ్యతగల కుటుంబాన్నుండి కలుగకుండా అందివస్తుంది మనస్సుకు ప్రశాంతత యిచ్చే గ్రంథాలు చదవడం. ఉన్నత స్థాయి విద్యలు అభ్యసించడం వంటి పనులకు ఈ వారం అనుకూలంగా ఉంటుంది వ్యాపారాలలో ఎక్కువగా లాభం వస్తుంది. 16, 17 తేదీలు యెక్కువ సంతోషపు రోజులు.

వృషభం: (కృత్తిక 2 పా. రోహిణి. మృగశిర 1, 2, 3 పా.)

బాగా విజయవంతమయిన వారమిది. ఉద్యోగంలో మెచ్చుకోదగిన అభివృద్ధి వస్తుంది, ఆదాయం పెరుగుతుంది. అధికారం కూడా పెరుగుతుంది. ధారాళంగా ఖర్చుపెట్టడానికి కావలసినంతడబ్బు చేతికి వస్తుంది. సంతోషం నాయకత్వం వంటి గౌరవస్థానాలు పొందగలుగుతారు. కొత్తకచేరీ వ్యవహారాలకు సంబంధించిన చిక్కులు తగ్గుతవి. సోదరవర్గంలో వారితో అభిప్రాయభేదాలు వస్తవి. స్థిరాస్తి కొనే ప్రయత్నాలు కొంతవరకుసాగి ఆగిపోతవి. విద్యా విషయకంగా దూరదేశ ప్రయాణాలు చేయడానికి ప్రయత్నించే వారికి చాలా అనుకూలంగా ఉంటుంది. 11, 12 తేదీలలో లాటరీ వంటి వాటివల్ల డబ్బులాభమే; అధికారులవల్ల సహాయం.

మిధునం: [మృగశిర 3,4 పా., ఆర్ద్ర] పునర్వసు 1, 2, 3 పా.)

గ్రహాలు చాలా అనుకూలంగా ఉన్నకాలమిది. డబ్బు గౌరవం కొంత లేకుండా అనుభవించగలుగుతారు. వ్యవహార పరంగా అన్నిటిలోనూ ఈ వారం చాలా జాగ్రత్తగా ఉండాలి. వ్యవహార విషయం వచ్చేటప్పటికి బంధువులవలనగాని, స్నేహితులవలనగాని ఏమరి ఉండకూడదు ఏ మాత్రం అలక్ష్యంగా ఉన్నా, తిరిగి గిట్టుకొనడానికి సాధ్యం కాని దెబ్బతగులుతుంది. ఆలోగ్యం గురించి ఈ వారం పూర్తిగా జాగ్రత్తగా ఉండాలి. వ్యాపారాలు ఈ వారం ఎక్కువ లాభం వస్తుంది. 14, 15 తేదీలలో ఖర్చులు ఎక్కువ కావడం వల్ల కుటుంబంలో చిందర; గాయాలు.

కర్కాటకం: (పునర్వసు 4 పా. పుష్యమి, ఆశ్లేష)

డబ్బు విషయంలో, వ్యవహార పరంగా యివ్వటివరకు వుంటున్న మీ ప్రాధాన్యతమీద పరిస్థితి తొలగిపోతుంది చేపట్టిన ప్రయత్నాలు విజయవంతంగా నెరవేరుతవి. అధికారులవల్ల తగినంత సహాయం అందుకుంటారు. భాగస్తులతోకలసి, భారీగా వ్యాపారాలు సాగించి లాభం పొందగలుగుతారు. ఇప్పు కొనడం వస్తువులు, వాహనాలు కొనడం మొదలయిన పనులు బంధు నెరవేరవలసిన అధికారాల ప్రయత్నాలలో కొంత ఆలస్యం జరుగుతుంది. 12, 13 తేదీలు ఎక్కువ ప్రోత్సాహదాయకమయిన రోజులు.

సింహం: (మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.)

ఈ వారం మీకు అశాంతిదాయకంగా ఉంటుంది. ఏ విషయంలోను మీ సమస్థితిగాని, మనుష్యబలంగాని, ఉపయోగపడవు వ్యవహార రంగంలో మీకు అనుకూలం కలిగే అవకాశాలు తక్కువ ఈ వారం కుటుంబంలో ఖర్చు పెరిగి అప్పు పాలవుతారు ఉంటుంది. ఎక్కువ ప్రయత్నాలు సంతృప్తికరంగా సాగవు ఈ సమయంలో మీరు చాలా జాగ్రత్తగా ఉండాలి వ్యాపారాలు ఆదాయకరమయిన మార్పులు వస్తవి ఉద్యోగంలో అశాంతి రేగుతుందిగాని, అ అశాంతి క్రమంగా తగ్గుతుంది 14 15. 16 తేదీలలో గాయాలు పొరపాటు పనులు డబ్బు నష్టం.

కన్య: (ఉత్తర, హస్త 4, చిత్త 1, 2 పా)

శుభకార్య ప్రయత్నాలలో ఈ వారం కొన్ని విఘ్నాలు ఎదురౌతవి. ఈ విఘ్నాలు వారం రెండవ సగంలో తొలగిపోతవి. తలపెట్టిన కార్యాలు యిష్టానుసారం నెరవేరుతవి. ఈ వారం అంగారకుడు ఉద్యోగ వ్యవహారాలలో అనుకూలత కలిగిస్తాడు చిక్కు సమస్యలను ఎదుర్కొనడానికి ధైర్యం వస్తుంది. మాటలో బిగిరి, తగినప్రజ్ఞ, సంతోషంలో ప్రశంసలుపొందుతారు. వ్యాపారాలలో లాభదాయకంగా వుంటుంది. 16, 17 తేదీలలో ధనదాయం, ఆస్తులవద్ద నుంచి సంతోష వార్తలు.

తుల: [చిత్త 3,4 పా. విశాఖ, స్వాతి 1, 2, 3, పా]

ఈ వారం చాలా ప్రతికూలంగా వస్తుంది. కావలసినన్ని బాధ్యతలు పైనపడి కొంటారు. వీటిని నిర్వర్తించడానికి అవసరమయిన సహాయం కొంచెంకూడా దొరకదు. ఈ సమయంలో నే ఇంధువులవల్ల అనేక రకాలయిన ఒత్తిడులు ఎదురవుతవి. కొందరికి సహాయం చేయవలసి వస్తుంది. కాని, మీదు ఏ విధంగాను సహాయం చేయలేరు. భూములు మొదలయిన స్థిరాస్తి సంబంధంగా కొద్ది వ్యవహారాలు ఎదురౌతవి. పిల్లల విద్య, ఆరోగ్యంవంటి విషయాలలో ఆందోళన ఏర్పడుతుంది. 15,16, 17 తేదీలు యెక్కువ ప్రతికూలమయిన రోజులు.

వృశ్చికం: (విశాఖ 4 పా. అనూరాధ జ్యేష్ఠ.)

ముందాలోచన లేకుండా ఆస్తివి యితరులకు అప్పగించడంలో వుంటుందువల్ల యిబ్బందులు తలెత్తుతవి. ఈ వారం ఆలోచించి నిర్ణయం తీసుకోవడానికి పెద్దగా శ్రమపడవలసి వస్తుంది. ఈ సందర్భంలో అతిసన్నిహితులయిన బంధువులతో, స్నేహితులతో విరోధాలు వస్తవి. ఈ వారం కొద్ది వ్యవహారాలలో మీరు చాలా జాగ్రత్తగా మెలగవలసి ఉంటుంది. వీలయినంత పొదుపుగా, రాజీ ధోరణిలో ఎదిక్కరించుకోవడానికి ప్రయత్నించడం మంచిది. వ్యాపారాలలో లాభం పెద్ద స్థిరంగా ఉండదు. 12, 13 తేదీలలో ఎక్కువ సంతోషం దూరపు ప్రయాణాలు, అస్వస్థతలు చికాకులు.

ధనుస్సు: (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారం మీ వృత్తి వ్యాపారాలు లోగడకన్నా సంతృప్తికరంగా ఉంటవి. ఈ వారం స్థిరాస్తి పెంపుచేసుకొంటారు. స్థిరాస్తివల్ల ఆదాయం పెరిగే పనులు చేసుకొంటారు. బంధువరాన్ని గురించిన ఆందోళనలు మనస్సుని పట్టుకొనవద్దు. ఈ సందర్భంలో మీరు ఏమీ చేయలేరు. మీదు ముఖ్యంగా మీ వృత్తిని గురించి, ఆదాయాన్ని గురించి శ్రద్ధ తీసుకొనడం అవసరం. ఉద్యోగంలో మీ ఆదాయం పెరుగుతుంది 13, 14 తేదీలలో కుటుంబాలు ప్రయత్నాలలో అనుకూలత. ప్రయాణాలు.

మకరం: (ఉత్తరాషాఢ 2 పా. శ్రవణం, ధనిష్ఠ 1, 2, 3 పా.)

ఈ వారం బాగా విజయవంతంగా వుంటుంది. ఏ ప్రయత్నాల గురించి మీరు ఆలోచిస్తూ ఉంటారో, ఏ మనుష్యులతో మీకు సహాయం అందవలసి వుంటుందో, ఆ ప్రయత్నాలు, ఆ మనుష్యులు మీ ప్రయత్నం లేకుండానే మీకు అందుబాటులోకి వస్తారు. మీదు స్థిరాస్తి సంపాదించే ప్రయత్నాలలో ఆలస్యం లేకుండా తొందరపడకండి వ్యాపారాలలో లాభదాయకంగా ఉంటుంది. ఉద్యోగంలో గౌరవం చాలా పెరుగుతుంది. కాని క్రమంగా ఎక్కువ అవుతుంది. 11, 17 తేదీలు విజయవంతమయిన రోజులు.

కుంభం: (ధనిష్ఠ 3,4 పా శతభిషం పూర్వాభాద్ర పా 1,2,3)

ఉద్యోగంలో యివరకటికన్నా ఉన్నత స్థితికి, ముఖ్యమయిన చోటికి మార్పు వస్తుంది. కుటుంబంలో ఖర్చుల తాకిడి యెక్కువ. దీనికి తగినట్లు కలలు మొదలయిన ఆశాంతి లక్షణాలు కూడా ఉంటవి. ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకోవలసి వస్తుంది, అలాగే, యితరుల అసమర్థత, డబ్బుమీద అజమాయిషీ, పైతనం చెలాయించవలసి వస్తుంది. వ్యాపారాలలో తగినంత లాభదాయకంగా ఉండదు. అనుకోనివిఘ్నాలు వచ్చి పడుతూ ఉంటవి. విద్యార్థులకు వారి ప్రయత్నాలు విజయవంతంగా ఉంటుంది. 15, 16 తేదీలలో ఎబ్బందులతో ఎండిగ ఖర్చులు; దెబ్బలు.

మీనం: (పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర, రేవతి.)

గతవారంకన్నా ఈ వారం యింకా ప్రోత్సాహకంగా ఉంటుంది వృత్తి వ్యాపారాలలో ధనదాయం పెరుగుతుంది. సంసారంలో గౌరవ మర్యాదలు యెక్కువ అవుతవి స్థిరాస్తివల్ల బాగా ఆదాయం వస్తుంది కుటుంబంలోని వ్యవహారం మీరు సంతోషకరంగా ఉండడానికి దారివల్ల కొంతడబ్బు దండగ పోతుంది ఉద్యోగంలో స్థానం మార్పు వస్తుంది ఈ మార్పువల్ల మీ ఆదాయం పెరుగుతుంది విద్యా ప్రయత్నాలలో

(మిగతా 8 వ కాలంలో)



జగపతి ఫిలిమ్స్‌వారి "అక్కా చెల్లెలు"లో నాగేశ్వరరావు

శ్రీ జోహార్ విమర్శకు ప్రధాని ఇందిర జవాబు

ఏ విషయంలోనైనా ప్రతి అభ్యర్థిని నిందించే ముందు స్వప్నజగత్తు నుంచి బాహ్య జగత్తుకు దిగివచ్చి ఆత్మపరిశీలన చేసుకోవాలని చలన చిత్రరంగం ప్రతినిధులతో మాట్లాడుతూ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ అన్నారు.

బొంబాయిలో వి రాజభవన్‌లో "భారత చలనచిత్రాల ఎగుమతిసంస్థ" అధ్యక్షులు శ్రీ ఎ. ఎస్. కారిత్ ఏర్పాటుచేసిన సమావేశంలో పాల్గొనడానికి ప్రతినిధులను ఉద్దేశించి ప్రసంగిస్తూ భారతీయ చలన చిత్రాలలో అధికభాగం అనవసరమైనవని, దీనివల్ల ఎగుమతికి ఉత్సాహం వున్నట్టు కాదు లాభించదు తలపే వచ్చునదని ఆమె అన్నారు.

జాతి సమైక్యతా ఇద్దేశ్యానికి, దేశ భావన ప్రచారానికి భారతీయ చిత్రాలు ఇతోధికంగా సహకరిస్తున్నాయని ఆమె ఒప్పుకుంటూ చలనచిత్రాల ద్వారా జీవితంలోని సైద్ధాంతిక విలువలను అభివృద్ధి కలిగించాలని చిత్ర నిర్మాతలను శ్రీమతి గాంధి కోరారు.

శ్రీ జోహార్ ప్రకటన

కొన్ని భారతీయ చిత్రాలు అసహ్యంగా వుంటున్నాయని, అవి సమాజం మీద తీవ్ర ప్రభావాన్ని కలిగిస్తున్నాయని కేంద్ర సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ ఇటీవల చేసిన ఒక ప్రకటనపై ప్రముఖ చిత్ర నిర్మాత శ్రీ జోహార్ వ్యాఖ్యానిస్తూ "అసహ్యకరమైన బిదరికం మాట ఏమిటి? అని ప్రశ్నించారు. జాతి సమైక్యతకు కళాభివృద్ధి విషయంలో మహాత్మా గాంధి తదితర నాయకులు చేసిన కృషి కంటె చలన చిత్రాలు ఎక్కువ కృషి చేశాయని శ్రీ జోహార్ అన్నారు.

శ్రీ జోహార్ ప్రకటనపై శ్రీమతి గాంధి వ్యాఖ్యానిస్తూ అయన ప్రకటించినట్టు నిజం అసహ్యకరమైనది కాదని, ప్రజల అభిప్రాయాలలోనే "అసహ్యం" వున్నదని శ్రీమతి

బొంబాయి సినిమా లేఖ

ఇందిర వక్కాణించారు. మన దేశంలో బీదరికం వున్నదని, కాని, సంపన్న దేశాలలో కూడా ఈ సమస్య వున్నదని ఆమె అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 22 సంవత్సరాలు గతించినా, దారిద్ర్య నిర్మూలనకు మనం ప్రయత్నించడం లేదని చెబుతున్నవారు నిజం చెప్పడంలేదని శ్రీమతి గాంధి ఆవేశపూరిత కంఠంతో అన్నారు.

దేశాభివృద్ధి ద్వారానే దారిద్ర్య నిర్మూలనకు నిజమైన పరిష్కారం లభిస్తుందిగాని, చలన చిత్రాల ద్వారా మాత్రం కాదని శ్రీమతి గాంధి అన్నారు. దారిద్ర్యంగురించి ప్రజలు ఇంతగా మాట్లాడడానికి కారణం తమచుట్టూ సర్వతోముఖాభివృద్ధి జరుగుతుండగా, తాము మాత్రం అభివృద్ధిచెందక పోవడానికి కారణమేమిటో తెలుసుకోగోరడమేనని ఆమె అన్నారు.

పరిశ్రమికులు సమర్పించిన మెమొరాండాలకి విధ్వంసమైన హామీలను ఇవ్వకుండా, ఆ సమస్యలను పరిశీలించడానికి అయా కార్మికులు సంబంధించిన మంత్రులున్నారని ఆమె అన్నారు. ప్రతి పరిశ్రమకు దాని సమస్యలు వుంటూనే వుంటాయని, అయితే ప్రభుత్వం దానికి గల ప్రాముఖ్యతల దృష్టితోను, జాతీయ దృక్పథాన్ను పరిశీలించాలని ఆమె అన్నారు.

"మిమ్ములను కలుకొంటున్నందుకు అత్యంతరం చెబుతూ కొన్ని పెక్కు లేఖలు వచ్చాయి" సమ్మెల లగ్గింపుకు ప్రతిజ్ఞాన్ని కోరేముందు సమ్మెలు ఎగవేస్తున్నట్టు, అక్రమదనం వున్నట్టు అనుమానాలతో నిండిపోయిన చిత్రపరిశ్రమ స్వరూపాన్ని మార్చివేయాలని చలనచిత్ర పారిశ్రామికులకు ఆమె హెచ్చరిక చేశారు.

జాతి సమైక్యతా శాఖ మంత్రిగా వున్నప్పుడు సెన్సార్ నిబంధనల సడలింపువల్లనా సాధ్యమైనంతవరకు వ్యక్తిగతంగా పరిశ్రమకు సహాయం చేయడానికి ప్రయత్నించినట్లు ఆమె పేర్కొన్నారు. ఇతోధికంగా స్వేచ్ఛ కోరడమంటే ఇతోధికంగానే బాధ్యత వహించడమని, ఈ బాధ్యతను చిత్రపరిశ్రమ దీనుకోవగలదా? అన్నప్పుడే హాం కలదని ప్రధాని శ్రీమతి గాంధి అన్నారు.

విజయవాడలో సినిమాలు

శేషమహాలీ	మనుషులు మారాలి
విజయా	అక్కాచెల్లెలు
లక్ష్మి	పిపాయి చిన్నయ్య
అలంకార్	ఆత్మగౌరవం
రామా	మాతృదేవత
దుర్గాకళామందిరం	తల్లా-పెళ్ళామా
జైహింద్	ఏకవీర
వినోదా	మంచి మనిషి
మారుతి	తలో గూడెదారి
సరస్వతి	ఇందిరోటు లీనున్న
ఈశ్వర్	గండికి గండడు
రాజమహాలీ	అనిత
శ్రీనివాస్	వినాయకచవితి
దుర్గామహాల్	పద్దంపే డిబ్బు
లీలామహాలీ	BANCO FOR A GOLD KILLER
నవరంగ్	THE GOOD THE BAD AND THE UGLY

చిత్రజ్యోతి

జై జవాన్

అన్నపూర్ణ వారు హైదరాబాద్‌లో నిర్మిస్తున్న తమ నవమూడవ చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు, భారతి, జి. వరలక్ష్మి, చంద్రకళ, సూర్యకాంతం, మంజుల, గుమ్మడి, నాగభూషణం, నిర్మలమ్మ, కృష్ణంరాజు, అలు రామలింగయ్య, భాను ఎకాష్ మొదలైనవారు కలరు. ఇందులో ఒక ఆంగ్లో ఇండియన్ పాత్ర కూడా నటిస్తున్నది.

మాటలు డి. వి. నరసరాజు వ్రాశారు. సంగీతం: ఎస్. రాజేశ్వరరావు సమకూర్చుతున్నారు. భాగ్యగాహకుడు: పెద్దిరాజు. కళాదర్శకుడు వి. సుబ్బారావు. నృత్యం. తంగప్పన్. ఎడిటర్: ఎం. ఎస్. మణి. శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు నిర్మిస్తున్న ఈ చిత్రానికి శ్రీ డి. యోగానంద్ దర్శకుడు. చిత్రం దాదాపు పూర్తికావచ్చింది. జనవరి 15 నుంచి రీ రికార్డింగ్ జరుగుతుందని వార్త.

అనూరాధ

అనూరాధ పిక్చర్స్‌వారు నిర్మిస్తున్న సాంఘిక చిత్రానికి "అనూరాధ" అన్న పేరును నిర్ణయించుకున్నారు.

ఇందులో కృష్ణ, విజయనిర్మల, ఎస్. వి. రంగారావు, కృష్ణంరాజు, చంద్రమోహన్, రాజశ్రీ, రాజబాబు, జి. వరలక్ష్మి, రమాప్రభ, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, కె. విజయలక్ష్మి మున్నగువారు కలరు.

శ్రీ పి. పి. రెడ్డి, దర్శకత్వంలో తయారవుతున్న ఈ చిత్రం అన్ని రీతులపైగా పూర్తి అయింది. మూడు పాటలు రికార్డు అయినాయి. ఇందులో ఒకపాట చిత్రీకరణ జరిగింది. మాటలు ఆత్రేయ వ్రాశారు. ఇంకా మూడు పాటలు వున్నాయి.

ప్రజానాయకుడు

రాజకమల్ మూవీస్ అనే కొత్త సంస్థపై చిత్రాన్ని ఆరంభించబోతున్నది. నటనాయకుడుగా ఎన్. టి. రామారావు నటిస్తారు. దీనికి కేశవ శివరామ్ డైరెక్షన్ చేస్తారు.

గిరిధర్ ప్రొడక్షన్స్

పై సంస్థవారు ఈ మధ్య విశ్వనాథ్ సోదరుల పాటల చిత్రీకరణ కార్యక్రమం పారంభించారు. ప్రసాద్ మూవీటోన్‌లో షూటింగ్ కార్యక్రమాలు ప్రారంభమైనాయి. ఒక కోరస్ పాట రికార్డు అయింది. ఒక గీతాన్ని పి. సుశీల పాడగా రికార్డు చేశారు. సంగీతాన్ని శ్రీ సుబ్బరాజు సమకూర్చారు.

ద్విపదుల పిక్చర్స్ వారిది "వారధి" నవల ఆధారంగా నిర్మిస్తున్న చిత్రానికి దర్శకులు పి. యస్. రావు. మాటలు: పిఠాపురం శ్రీరామమూర్తి. ఛాయాగ్రహకులు: సత్యనారాయణ. కళా దర్శకులు: పి. ఎస్. కృష్ణ. ఎడిటర్: ఎకాశ్. నిర్మాణ వ్యవహర్త: వెంకట్ బాబు. ఛాయాగ్రహకులు. రామకృష్ణమూర్తి.

జూపిటి. కృష్ణ విజయనిర్మల. రేలంగి, ప్రభాకరరెడ్డి, భూపాళ్. రాజబాబు, రమాప్రభ, హేమలత, బాలకృష్ణ మొదలైనవారు నటిస్తున్నారు.

లక్ష్మీకటాక్షం

పి. యస్. ఆర్. పిక్చర్స్‌వారు పై చిత్రానికిగాను కథ్వప్రసాద్ వ్రాసిన "అందాల బొమ్మను నేను చెరికాడా మందారవలె నీ నేను విరుకాడా" అనే పాటను జ్యోతిలక్ష్మిపై చిత్రీకరణ చేశారు.

"ముద్దులు మనకొద్దు"

—కె. ఆర్. విజయ అభిప్రాయాలు

ప్రసిద్ధ త్రిభాషానటి. ఎన్నో చిత్రాలలో నాయికి శ్రీమతి కె. ఆర్. విజయ మన భారతీయ చిత్రాలలో ముద్దులు, నగ్న దృశ్యాలు ప్రవేశపెట్టాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తోంది.

"ప్రతి దేశానికి తనదంటూ ఒక జాతీయత, సంస్కృతి వుంటాయి. చలనచిత్రాలు ఏ దేశంలో తయారయినా, అక్కడి స్థానిక వాతావరణాన్ని వేష భాషలను, పద్ధతులను ప్రతిబింబించి తీరాలి. నా అభిప్రాయం ఏకారణం ముదుకు, నగ్న దృశ్యాలు భారతీయ చిత్రాలకు పనికిరావు. అవి మన సంస్కృతి సంప్రదాయాలతో ఏకీభవించవు" అని శ్రీమతి విజయ ఒక ఇంటర్వ్యూలో అన్నారు.

ఇంకా విదేశీయులు సయితం మన అలవాటును, మన వేషధారణను తమవిగా చేసికొంటూ, భారతీయతలోని మహనీయతను గుర్తిస్తున్న ఈ సమయంలో మన దేశంలోనే విదేశీయులను అనుకరించే ప్రయత్నం జరగటం హాస్యాస్పదంగా వుందని ఆమె అన్నారు. మనకున్న సత్యశాంతి సంస్కారాలే మన దేశానికి అనాదికాలంగా వస్తున్న వరప్రసాదం.

ముద్దులు, నగ్నదృశ్యాలు ప్రవేశపెట్టితే, మన చిత్రాలు రూపురేఖలు సరిపూర్తిగా మారిపోతాయని చెబుతూ. దీనివల్ల మన చలన చిత్రాలకు విదేశాలలో గౌరవ ప్రపత్తులు తగ్గిపోయే ప్రమాదం వున్నదని ఆమె అన్నారు.

"భారతీయులకు "సెక్స్" అనేది చాలా వ్యక్తిగతమైన విషయం. దీనిని రచ్చకెక్కించడం అవాంఛనీయం", అని కూడా శ్రీమతి విజయ అన్నారు.

"మన చిత్రాలలో ప్రమాణాలు పెంచాలని, కొందరు పెద్దలు అలా జరగకుండా కృషి సలుపుతున్న ఈ రోజులలో ఖోస్లా కమిటీవారు చేసిన ఇలాంటి సూచనలు మన సహజాభివృద్ధికి అడ్డుగోడలుగా నిలిచి తీరుతాయని శ్రీమతి విజయ పేర్కొన్నారు. "అందుకు కారణం, భారతీయుల అవగాహన, అలవాటు తొలుతనుంచి విభిన్నంగా కావడమే"నని ఆమె అన్నారు.

గత సంవత్సరం తమిళనాడు ప్రదర్శించే ఉత్తమ నటిగా ఎన్నికయిన శ్రీమతి విజయ తెలుగు, తమిళ, మలయాళ చిత్రాలు నిడివిగా, ప్రస్తుతం పది చిత్రాలలో, వివిధ భూమికలలో ఆమె నటిస్తున్నారు.

దో భాయ్

అశోక్‌కుమార్, జితేంద్ర, మాలాసిన్హా, షేక్‌ముఖార్, దాండీ ఉస్మానీ, మన్‌మోహన్, అనిత్‌సేన్, బాలి మున్నగువారితో రైనమో ఇంటర్నేషనల్‌వారు బిక్ దర్శకత్వంలో నిర్మించిన ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం "దోభాయ్" ఈ నెలలో ఆంధ్రలో విజయపారితి పంపిణీదారుల ద్వారా విడుదల కానుంది.

ఈ చిత్రానికి మాటలు స్క్రీన్‌ప్లే రమేష్ పంత్. పాటలు ఆనంద్ బక్షీ వ్రాయగా లక్ష్మీకాంత్‌ప్యారేలాల్ సంగీతం సమకూర్చారు.

ప్యార్‌కా మౌసమ్

అజాయిబ్. కకీపూర్, విరూపాక్షి, భరత్‌భూషణ్, రాజేంద్రనాథ్, మదన్‌పురి మున్నగువారితో నటీనటులే స్వయంగా కథ, స్క్రీన్‌ప్లే వ్రాసి, డైరెక్షన్ చేసి, ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం "ప్యార్‌కా మౌసమ్" సంక్రాంతికి రామకృష్ణా పిక్చర్స్‌వారి ద్వారా ఆంధ్రలో విడుదల కానుంది. ఈ చిత్రానికి మహ్మద్ రఫీ పాటలు వ్రాయగా ఆర్. డి. బర్మన్ సంగీతం సమకూర్చారు.



నేడు విడుదల అవుతున్న "అన్మోల్ మోతీ" చిత్రంలో బబిత, జితేంద్ర

"తల్లా? పెళ్ళామా?"లో రామారావు

బ్రిటిష్ రచయిత ప్రశంస పొందిన కన్నడ చిత్రం

ఆంగ్ల నవలా రచయిత సిరీరచయిత, డాక్యుమెంటరీ చిత్రాల నిర్మాత అయిన శ్రీ బెర్నిన్ రూబిన్ "సంస్కార"అనే కన్నడ చిత్రాన్ని ఎంతగానో ప్రశంసించారు. ఆ చిత్రం ప్రత్యేక ప్రదర్శనను మద్రాసులో చూసి, భారతీయులు గర్వించదగ్గ చిత్రమని, చలన చిత్రోత్సవాలలో ప్రదర్శించడానికి యోగ్యమైన చిత్రమని అయన కొనియాడారు.

జాతీయ అవార్డుల ప్రదానోత్సవం

1968వ సంవత్సరపు జాతీయ అవార్డులను, బహుమతులను ఈ నెల 31 వ తేదీగాని, 31వ తేదీనగాని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ప్రదానం చేయవచ్చునని శ్రీ ఐ. కె. గుజ్రాల్ తెలియజేశారు.

సంభాషణలు వ్రాస్తున్న మద్రాసు ముఖ్యమంత్రి

మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధి ఒక తమిళ వర్ణ చిత్రానికి సంభాషణలు వ్రాస్తున్నారు. ఈ చిత్రంలో ఎమ్. జి. రామచంద్రన్ "జీసస్ క్రీస్తు"గా నటిస్తున్నారు.

పరిచయం

శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ

ఆంధ్రలో అపూర్వ సంచలనం కలిగించిన 'మనిషులు మారాలి' చిత్ర సంభాషణలు వ్రాసిన శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ 1920లో తదనంతరం జన్మించారు.

కైకలూరు దగ్గరలో పుట్టిన శ్రీ శివరామకృష్ణ 16వ ఏటనే వ్రాసిన 'ఏటిఒడ్డు' అనే కథ 'చిత్రాంగి' పత్రికలో ముద్రితమయింది.

చిన్నతనం నుంచి అయనకు నాటకాలంటే పరదా సంగీతంకూడా వచ్చు కనుక నాటకాలలో స్త్రీ పాత్రలను ధరించేవారు.

అయన సహజంగా మితభాషి. ఆ రోజు అంధ్రదేశాన్ని ఊపివేస్తున్న శ్రీ తిప్పరనేని రామస్వామి చౌదరిగారి ప్రభావం అయనపై ప్రసరించింది.

"అమ్మ" నవల ప్రభావం

గోర్కీ 'అమ్మ' నవల అయనపై తన ప్రభావాన్ని చూపింది. దానికితోడు గోపీచంద్ సాంఘికంకూడా లభించింది. "నగరం"అనే పత్రిక సంపాదక బాధ్యతలను కరణం రేచారు.

గుంటూరు జిల్లా ప్రజాశక్తి సంపాదకులు దేవిరాహకులర్ అయన ఒకరోజు సంపర్కం.

1948 ప్రాంతంలో తెలంగాణా సాయుధ పోరాటానికి వ్యతిరేకంగా తెలంగాణా ప్రజల పోరాటాన్ని వివరించే 'మృత్యుంజయులు' నవలను, "అతిథులు అంతిమ క్షణాలు" "మాక్సింలో మోటారు" అనే కథా సంపుటాలను, "రాక్షసుడు గయోపాఖ్యానం," "రాక్షసుడు కుచేలుడు" అనే వ్యంగ్య నాటికలను, "రక్త సంస్థానార్థం" అనే నాటకం, "పేద రైతు" అనే పద్యకావ్యం రచించారు.

సినిమా రంగంలో

1959 లో శ్రీ శివరామకృష్ణ మద్రాసు చేరారు. ఆత్రేయకు సహాయకుడిగా పెక్కు చిత్రాలకు సంభాషణలు వ్రాయడమేగాక, "పెండ్లిమీది పెళ్ళి" "తిరుగు తమ్ము కథ" "పేరాల హృదయాలు" "అమె ఎవరు?" చిత్రాలకు స్వతంత్రంగా సంభాషణలు కూర్చారు.

1967 లో ఇందిరా పిక్చర్స్ మెట్టు రియో అక్షరం అతి రిగా నిలబడడంతో అయన మద్రాసు వదలి అంధ్రదేశానికి వచ్చి విజయవాడ నుంచి వెలువడే "ప్రతిభ" వారపత్రికకు సహాయ సంపాదకులుగా, తిరిగి "ప్రగతి" వారపత్రిక సంపాదకవర్గ సభ్యులుగా పనిచేస్తున్నారు.

1969 లో ప్రముఖ దర్శకులు శ్రీ వి. మధుసూదనరావు నుంచి పిలుపువచ్చడంతో మరల మద్రాసు వెళ్ళి "మనిషులు మారాలి" చిత్రానికి సంభాషణలు వ్రాసి, తన ప్రతిభను ప్రదర్శించారు. ఆంధ్రప్రజల హృదయాలను చూరగొన్నారు.

త్వరలో వెలువడనున్న 'శ్రీదేవి', "మా మంచి అక్కయ్య" చిత్రాలకు కూడా శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ సంభాషణలు వ్రాస్తున్నారు.

జర్నలిస్ట్ ఏచూరి

పత్రికా రంగంలో ప్రవేశించి, రచయితగా పేరొందిన శ్రీ ఏచూరి చలనచిత్ర హాస్య నటుడుగా పరిచయం అవుతున్నారు. "కథానాయక మొల్ల", "అబ్బాయిగారు", "మామంచి అక్కయ్య", "శ్రీ కనకదుర్గ మహిమ" మొదలయినవి, కాలం వున్నారు. అయన నటించిన చిత్రాలు "కమ్మని వందుగు" "ప్రతీకారం" విడుదలయినవి.

త్వరగా,
సమర్థముగా, మరియు
లాభసాటిగా, సామానులు
రవాణాకు

హిందూస్తాన్ J6

7½ టన్నర్ ట్రక్

మామూలు మరియు ఫుల్
ఫార్వర్డ్ కంట్రోల్ మోడల్సు లభిస్తాయి



- శక్తివంతమైన క్రొత్త వెర్పర్డ్ డీసెల్ ఇంజన్ 5420ఘ. సెం (330 ఘ. అం.) గావున 112 హా.వ. (SAE) ఇవ్వగలదు.
- భారీ ముందు ఏక్సిల్ 3728 కి.గ్రా. (8200 పౌ॥) మరియు వెనక ఏక్సిల్ 8182 కి. గ్రా. (18000 పౌ॥)
- గాలి ఒత్తిడితో పనిచేసే సురక్షితమైన సర్వో ఎసిస్టెడ్ బ్రేకులు
- జి. వి. డబ్ల్యు. 11000 కి.గ్రా. (24250 పౌ॥); డబ్ల్యు. బి. 3.94 మి (155"), 4.24 మి (167") మరియు 4.55 మి (179")

అమ్మకానికి ప్రతినిధులు, సర్వీస్ ఇంజనీర్లు అన్నిరాష్ట్రాలలో వున్నారు

HM

హిందూస్తాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా

ASP/HM-16/69

డీలర్లు: తమిళనాడు: ఖిన్‌రాజ్ మోటార్స్ ప్రై. లి., మద్రాసు * స్టేట్సు మోటార్సు (సౌత్ ఇండియా) లి., కోయంబత్తూరు * కాళీ & సేతు, కుంభకోణం * ది పాప్యులర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, తిరుచిరాపల్లి * ఎఆర్ ఎ. షెన్‌బగనాడార్ అండ్ పి. వి. పి. బాలసుబ్రమణ్యనాడార్, మదురై * యస్. జి. జయరాజ్‌నాడార్ అండ్ సన్సు, మదురై * ఎఆర్. ఎ. షెన్‌బగనాడార్ అండ్ పి. వి. పి. బాలసుబ్రమణ్య నాడార్ అండ్ కం., పాలయంకొట్టాయ్ * యస్. జి. జయరాజ్ నాడార్ అండ్ సన్సు, పాళయంకొట్టాయ్ * ఎఆర్. ఎ. షెన్‌బగ నాడార్ అండ్ పి. వి. పి. బాలసుబ్రమణ్య నాడార్, సేలం * ఆంధ్రప్రదేశ్: ఆటో ఫిన్ లి., సికింద్రాబాద్ * యస్.యమ్. అబ్దుల్ హక్ సాహెబ్ అండ్ బ్రదర్స్, విజయవాడ * శ్రీ కృష్ణా మోటార్ అండ్ ఇంజనీరింగు వర్క్సు, విజయనగరం * కేరళ: మారికర్ (మోటార్స్) లి., తిరువేంద్రం * మైసూర్: ఇండియా గరాజ్, బెంగుళూరు * ది యునైటెడ్ ట్రేడింగ్ కార్పొరేషన్ అండ్ వర్క్‌షాప్ (ప్రై) లిమిటెడ్, మంగుళూరు * పాండిచ్చేరి: ఎమ్ ఓ. హసన్ కె. మారికర్. కారికల్.

సబ్ డీలర్లు: ఆంధ్రప్రదేశ్: శ్రీనివాస్ ఆటో మొబైల్స్, భీమవరం * సర్వారాయ ఏజన్సీస్, రాజమండ్రి * మైసూర్: వాసుదేవ ఆటో మొబైల్ ఏజన్సీస్, బళ్ళారి, రాజా సర్వీస్ స్టేషన్, చిక్‌మగలూర్ * ఎ. ఎస్. కామత్, మెర్కారా * ప్రకాష్ సర్వీసు, మైసూర్ * విజయ సర్వీస్ స్టేషన్, షిమోగా.

ఏజంట్లు కావలెను
(నెలవారీ రు. 1000/-)
వేతనము మరియు కమిషన్ పై స్టాండర్డ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్లు, ఇండియన్ ఆర్ట్ పిరంలకు ఆర్డరు సంపాదించే నిమిత్తం ఉచిత కాంపిల్ పరతులకై దరఖాస్తు చేయండి Bharat Agencies (48) Kolhapur Road, Delhi-7.

దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము
హస్తవయోగం అవయవము చిన్నదగుట, అవసర కాలమందు అపరిశ్రమ, కుతనమం, నపుంసకత్వం ఉత్సవము (దమ్ము). బోదకాళ్ళు కుష్ఠు, బొల్లి పర్మి వ్రాధులు, కడుపునొప్పి చివరకు పోషధ్వారా కూడా చికిత్స చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల,
డాక్టరు పి. కుమారస్వామిదేవర
ట్రావెలర్సు బంగళా రోడ్, తెనాలి
suvarna

"ఉభయతారక పద్ధతిలో ఉమ్మడి ప్రయోజనాలు"

కొనసాగగలవని భారత - సింహళ ఒప్పందంపై రాష్ట్రపతి శ్రీ గిరి ఆశాభావం

కాండీ (సింహళం), జనవరి 10—

పౌరసత్వ సమస్యపై భారత-సింహళం దేశాలమధ్య కుదిరిన ఒప్పందం క్రమపద్ధతిలో అమలు జరుగుతున్నదని భారత రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నిన్న ఇక్కడ చెప్పారు. ఉభయ దేశాలకు పరస్పరం లాభించే విధంగా భారత-సింహళం దేశాల మధ్య సహకారం కొనసాగగలదన్న పూర్తి విశ్వాసాన్ని ఆయన వెలిబుచ్చారు.

భారత దేశానికి తరిగివస్తున్న వారికి పునరావాస ఏర్పాటు జయప్రదంగా సాగుతున్నందుకు ఆయన సంతోషం ప్రకటించాడు.

కాండీలోవున్న జనాభాలో ఎక్కువ భాగం భారతీయ సంతతే.

దలాదా మాలిగ్వా అనే బౌద్ధాలయంవద్ద జరిగిన ఒకసభలో శ్రీ గిరి ప్రసంగిస్తూ ఈ విషయాలు చెప్పాడు.

ఆయన ఇంకా ఇలా అన్నాడు:

ఉభయదేశాల మధ్య కుదిరిన ఒప్పందం భారత-సింహళ దేశాల మైత్రికి మన్నన పునాదిని వేసింది. ఇది ప్రపంచం వున్నంతకాలం వుంటుంది. ఇంతకు ముందెన్నటికన్నా నేడు రెండు దేశాల సంబంధాలు సమిహితంగానూ, సమ్యగ్ధావపారితంగానూ వున్నాయి."

బౌద్ధాలయంలోని బుద్ధుని దంతాలశేషాన్ని శ్రీ గిరి తిలకించారు. 16 శతాబ్దాల క్రింటం బుద్ధుని శిష్యులు ఈ అవశేషాన్ని సింహళానికి తీసుకువచ్చారు. ఇది సింహళంలో బౌద్ధమత ప్రవేశానికి సంబంధించిన స్మృతులను గుర్తు చేస్తుంది.

బుద్ధుని దంతావశేషాన్ని భద్రపరిచిన పూజాస్థ విహారానికి శ్రీ గిరి ఒక రత్నకంబళిని, రు. 3 000 చెక్కును బహూకరించాడు.

దంతావశేషాన్ని ప్రత్యేకంగా శ్రీ గిరికి చూపించిన సందర్భంగా ఈ బహూకరణ జరిగింది.

సింహళ పత్రికలలో పతాక శీర్షికలు

"ప్రియమైన భారత అతిథి" అంటూ రాష్ట్రపతి శ్రీ గిరి సింహళ ఎర్పటన విశేషాలను సింహళ పత్రికలు పతాక శీర్షికలలో ప్రత్యేక వ్యాసాలతో గిరి దంపతుల ఫోటోలతో ప్రత్యేక సంపాదకీయాలతో ఆదరంతో ప్రచురించాయి

ఎత్తం లేని

"బంగారు మాత్రలు"

మేహశ్వర-చొల్లి వ్యాధులకు-రజోవరోధాలలోగా గుణ విధానం—

ఉచిత కిట్టాగుప్రాయండి:

అమృత ఫార్మశీ (రిజిష్టర్డు)

మారుపేరు పిల్ గోళీలు

వివాహమునకు ముందు—వెనుక

పోయిన శక్తి తిరిగి పొందండి. బాల్య ప్రాయములో వృద్ధత్వం వివాహమైన తరువాత విరుద్ధాహం పొందియుంటే విస్తరపడవద్దు వ్యన్నస్థలితం, శీఘ్రస్థలితం, పురుషత్వం తక్కువ ఇండియా-హెర్బల్ యిటువంటి అన్ని గుణములు గలిగిన గవర్నమెంటు రిజిష్టర్డు పెక్కు వైద్యులను డాక్టరును సంప్రదించి, వారి అమూల్యమైన చికిత్స పొందండి

సూరిజ్ చౌదరి డిస్పెన్సరీ,

R.T.C. బస్టాండ్ ఎదుట, లంగళగిరి రోడ్, గుంటూరు-1.

కో—ఆపరేటివ్ బ్యాంక్ ఎదుట, బ్రాంక్ రోడ్, నెల్లూరు.

కొత్త ఏజంటు

"ఆంధ్రజ్యోతి" దినపత్రిక, "ఆంధ్రజ్యోతి" సచిత్ర వారపత్రిక తీసుకుని రమ్మ వ్యాప్తి కార్యక్రమంపై నిశ్చయించుకుని ఈ క్రింది వారిని ఏజంటుగా నియమించబడినది:

9 – 1 – 70 నుండి

మొహమ్మద్ పర్వరాజ్ హుస్సేన్,

అత్యారావుపేట — బ్రహ్మంపేటజిల్లా

సర్క్యులేషన్ మేనేజర్,

"ఆంధ్రజ్యోతి", విజయవాడ-2.

వర్గీకృత ప్రకటనలు

అమ్మకము

విజయవాడ గాంధీనగరం ప్రాంతంలో ఉన్నట్టి మహాలక్ష్మి చేయబడుతున్న 1278 గజముల నివాస స్థలం అందరికీ నచ్చు విధంగా మూడు వరుసలు కూడా ప్రాంతం నిడు మనుష్యులకు కావలసినవారు ఈ దిగువ పేర్కొనబడిన వివరములు తెలుసుకొనవలెను. రామలింగేశ్వరరావు 33-4-4 వాల్ అపార్టుమెంటు పునాదులు విజయవాడ-2

కావలెను

ఎక్స్ రేడింగ్ చిత్ర ఎడిట్

రిజిష్టర్డు అప్రెంటిస్: ఎలాంటి జీతాలు:

గుంటూరు-1

మా కంపెనీలోనికి మెకానిక్, క్యాషియరు, టిల్లర్ కలక్టరు, రవరప్ మెకానిక్ అప్రెంటిసు కావలెను. టిల్లర్ కలక్టరు పోస్టులకు కంపెనీ పిలుచుటకు దీనిపత్రికలు యిచ్చబడును.

పైఉద్యోగములకు కనీస విద్యార్హత తెలుగు మెట్రిక్యులేషను లేక ఎస్. ఎస్. ఎల్. సి. మెట్రిక్యులేషన్ లేక హైయరు. అనుభవము అవసరిగలవారు తమ వ్యక్తిగత లేఖతో ప్రధాన కార్యాలయము. జనవరి నెలఖరి గారికి 20.1.70 వ తేదీకి చేరునట్లు తెలియచేయవలెను.

పి. హెచ్ కోటేశ్వరరావు, జనరల్ మేనేజర్.

కేరళ ప్రభుత్వం కొనసాగింపు పట్ల నిరసన

తెలపడానికి సర్వహక్కులు తమకున్నవని నంబూద్రిపాద్ వివరణ

తిరువనంతపురం, జనవరి 10 — నిన్న పాయింతం కేరళ అసెంబ్లీలో గవర్నరు ప్రసంగం సమస్యంగా మార్చినట్లు తెలిపిన నిరసన. "ఆయనను ఏమాత్రం అగౌరవపరచడం కాదని" మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్. నంబూద్రిపాద్ వ్యాఖ్యానించాడు.

నిన్న రాత్రి దాకా పొద్దుపోయిన తర్వాత ఇక్కడ జరిగిన బహిరంగ సభలో శ్రీ నంబూద్రిపాద్ ప్రసంగిస్తూ, ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం అని, కాగా ఇది ప్రజాస్వామ్య సూత్రాలను ఉల్లంఘించి ఉనికిలోని పెట్టుకున్నదని.

గవర్నర్ ప్రసంగం ప్రభుత్వ ప్రకటన తప్ప మరేమీకాదని, ప్రస్తుత ప్రభుత్వానికి కొనసాగే హక్కు లేనందున, తమ నిరసన తెలపడానికి సర్వహక్కులూ గలవని శ్రీ నంబూద్రిపాద్ అన్నాడు

అసెంబ్లీలో ఎన్నిక గ్యారంటీపై భారీగా వున్నాయి. ఊరేగింపును రద్దు చేస్తూ ఏడేడు బుతత్వులు జారీ చేశారని, "ఇంటర్నెయిటా" పరిస్థితి ఇలా వున్నప్పుడు శ్రీ మీనన్ మంత్రివర్గం ఎంత కాలం కొనసాగగలదని మార్క్సిస్టు నాయకుడు ప్రశ్నించాడు.

సభలో శ్రీయుతులు ఎ. కె. గోపాలన్, ఎం. రామమూర్తి (ఎస్. ఎస్. పి) బి. వెల్లింగ్టన్ (కె.టి.పి.) జాన్ మంజూరన్ (కె. ఎస్. పి.) ప్రభృతులు కూడా ప్రసంగించారు.

అలెప్పీలో కొట్లాట; కాంగ్రెసు కార్యకర్తకు గాయాలు

అలెప్పీ, జనవరి 10— మార్క్సిస్టు కార్యకర్తలతో జరిగిన పోరాటంలో కత్తి పోటులకు గురైన ఒక కాంగ్రెసు కార్యకర్తను నిన్న రాత్రి ఇక్కడకు 22 కి.మీటర్ల దూరానగల ఉహరిక్లెయ్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చినట్లు పోలీసులు తెలియచేశారు.

సేరల్లాయ్ తాలూకాలో మార్క్సిస్టుల "భూమి ఆక్రమణ" కార్యక్రమం సందర్భంలో ఈ సంఘర్షణ జరిగింది. మార్క్సిస్టు కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తపై అనిడ్ బల్లా విసరివేసి, కత్తితో గాయపరచినట్లు తెలుస్తున్నది.

పోలీసు దర్యాప్తు కొనసాగుతున్నది.

మార్క్సిస్టు ఎం. ఎల్. ఎ. బహిష్కరణ

తిరువనంతపురం, జనవరి 10 —మార్క్సిస్టుల "భూమి ఆక్రమణ" ఉద్యమాన్ని బాహాటంగా ఎదిరించిన శాసనసభ్యుడు శ్రీ ఎం. కె. జార్జిని మార్క్సిస్టు పార్టీ సభ్యత్వం నుంచి తొలగించింది.

కాగా అసెంబ్లీలో ఇండిపెండెంటు బాక్సులో తనసీటు మార్చివలసిందిగా శ్రీ జార్జ్ స్పీకరును కోరాడు.

అధికారంలో వున్న మిశ్రమ ప్రభుత్వానికి తగినంత విశ్వాసంలేని జార్జి ప్రతిపక్షానికి సహకరించగలడని కూడా తెలిపాడు.

విజయవాడలో ప్రభుత్వ చేతిపని వస్తువు/కళాశాలకు శంకుస్థాపన చేస్తున్న గవర్నర్ శ్రీ ఇందూభాయ్‌దేశాయ్

జెట్ విమాన ప్రమాదంలో టెస్ట్ పైలట్ మృతి

బెంగుళూరు, జనవరి 10— హిందూస్థాన్ ఎయిరోనాటిక్స్ సంస్థకు చెందిన చీఫ్ టెస్ట్ పైలట్ (గ్రూప్ కెప్టెన్) దాస్ నేటి ఉదయం రన్‌వేపై పడ్డ హెచ్.24 జెట్ విమాన ప్రమాదంలో మరణించాడు.

విమానం గాలిలోకి ఎగిరిన తక్షణమే వేగం కూలిపోతున్నట్లు తెలుస్తున్నది.

లాటరీలో మొదటి బహుమతి గెల్చుకున్న నాల్గవ తరగతి ఉద్యోగి

బోపాల్, జనవరి 10— రాజస్థాన్ ప్రభుత్వానికి చెందిన ఒక నాల్గవ తరగతి ఉద్యోగిని అదృష్టం వరించింది

మధ్యప్రదేశ్ ప్రభుత్వ లాటరీ మూడవ మిగతా 8 వ కాలంలో

లెబనాన్ ప్రభుత్వానికి ఇజ్రాయెల్ హెచ్చరిక

అరబ్ గెరిల్లాల దాడులకు పూర్తి బాధ్యత బీరూట్‌దే కాగలదని టెల్‌అవీవ్ స్పష్టీకరణ

టెల్‌అవీవ్, జనవరి 10—

లెబనాన్ భూభాగం నుంచి అరబ్ గెరిల్లాలు జరిపే దాడికి బేరూట్ అధికారులే బాధ్యత వహించవలసి వుంటుందని ఇజ్రాయెల్ నిన్న హెచ్చరించింది

లెబనాన్ ఆగ్నేయ ప్రాంతంపై ఇజ్రాయెల్ విమానాలు నిన్న దాడులు జరిపినట్లు వెలువడిన వార్తలకు తోడు విదేశాంగ శాఖ ఈ హెచ్చరిక కూడా చేసింది.

అయితే నిన్న జరిగిన దాడి గురించి వెంటనే ధృవీకరణ వెలువడలేదు

లెబనాన్ భూభాగంపై ఇజ్రాయెల్ విమానాలు దాడి చేసినట్లు వాటిని లెబనాన్ విమాన విధ్వంసక శకలాలు ఎదుర్కొన్నట్లు బీరూట్ నుంచి ఎ. ఎఫ్. పి. వార్తాసంస్థ తెలియజేసింది

ఇజ్రాయెల్ విమానాలదాడి సందర్భంలో మూడు కార్లు ధ్వంసమైనట్లు పైనికి ప్రతినిధి చెప్పాడు.

భద్రతా సంఘానికి జోర్డాన్ ఫిర్యాదు

న్యూయార్క్, జనవరి 10— జోర్డాన్ భూభాగంపై ఇజ్రాయెల్ విమానాలు విచక్షణా రహితంగా దాడి చేసినందుకు భద్రతా సంఘానికి సమర్పించిన ఫిర్యాదు (ఎతిపిది) మహమ్మద్ ఎస్‌పాలా ఫిర్యాదు చేశాడు.

లిబియాకు 50 విమానాల విక్రయానికి ఫ్రాన్సు సమ్మతి

పారిస్, జనవరి 10— లిబియా మిలిటరీ ప్రభుత్వానికి 50 మిరాజ్ యుద్ధ విమానాలను విక్రయించడానికి ఫ్రాన్సు సమ్మతించినట్లు అధికారి వర్గాలవారు నిన్న రాత్రి చెప్పారు.

ఈ ఒప్పందంలో ఈ విమానాలను మరొక దేశానికి బదిలీ చేయరాదన్న నిబంధన కూడా చేర్చారు.

మొదటి 15 విమానాలను 1971 నుంచి లిబియాకు సరఫరా చేస్తారు. మొత్తం 50 విమానాల సరఫరాకు రెండేళ్లకాలం పట్టవచ్చునని ఆ వర్గాలవారు చెప్పారు.

ఇజ్రాయెల్ విమానం కూల్చివేత

అమ్మాన్, జనవరి 10— ఎర్‌పోర్టు పైనికి విభాగానికి చెందిన విధ్వంసక శకలాలు నిన్న ఒక ఇజ్రాయెల్ విమానాన్ని కూల్చివేసినట్లు పాలస్తీనా గెరిల్లాలు నిన్న రాత్రి ఒక ప్రకటనలో పేర్కొన్నారు

ఇజ్రాయెల్ వ్యాఖ్య

టెల్‌అవీవ్ జనవరి 10— లిబియాకు ఫ్రాన్సు అయిదు సరఫరా లిబియాలో ప్రతి ఒక్క పైలెటుకి "సాంతిటాంకు, విమానం" ఇవ్వడానికి సరిపోగలవని ఇజ్రాయెల్ విదేశాంగ శాఖ ప్రతినిధి వ్యాఖ్యానించాడు.

ఈ అయిదాలు ఇజ్రాయెల్‌పై ఉపయోగించడానికి ఉద్దేశించినవే వి అయిన అన్నాడు.

ఆయుర్వేదం బోర్డు పరీక్షా ఫలితాలు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి10 — ఆయుర్వేదం బోర్డు, విజయవాడ, గుంటూరు జిల్లాలకు విద్యార్థులకు విజయవాడలో నిర్వహించిన వి. ఎ. ఎం. పరీక్షలలో ఉత్తీర్ణులైన అభ్యర్థుల రిజిస్టరు నెంబరు క్రమ:

మొదటి సంవత్సరం

ఉత్తీర్ణులు: 1 2 3 7 8 10 11 12 13 17 18 24 31 32 37 38

విడివిడి పత్రములలో ఉత్తీర్ణులైనవారు;

1. సంస్కృతం: 5 19 20 21 24 25 27 33 36 42

2. వ్యవస్థ: 19 20 21 23 25 26 33 36 40

3. ఆయుర్వేద ఇతిహాస: 5 16 24 27 40

రెండవ సంవత్సరం

ఉత్తీర్ణులు: 47 48 50 52 53

విడివిడి పత్రములు ఉత్తీర్ణులు;

1. సంస్కృతం: 43 44 46 49 51

2. శరీర రచన: 43 44 46 51

3. శరీర క్రియ: 43 44 46 49 51

4. ద్రవ్యగుణ: 44 46

5. భైషజ్య కల్పనలోపాటు రసతంత్ర: 44 46 47 51

6. వైద్య పత్రాలు: 41 మాత్రమే.

6 వ కాలం తరువాయి

ద్రాక్షలో మొదటి బహుమతి అయిదు లక్షల రూపాయలను రాజస్థాన్‌కి చెందిన గంగానగర్ వ్యవసాయక్షేత్రానికి ఫీల్డ్ వర్కర్‌గా పనిచేస్తున్న శ్రీ రమేష్ చంద్రశర్మ గెలుచుకున్నాడు.

గెలుపు సాధించిన తన టికెట్లు శ్రీ శర్మ రాష్ట్ర లాటరీ డైరెక్టరుకు నిన్న ఇక్కడ దాఖలు చేశాడు.

